# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం । 26 । జూన్ । 2025। పేజీ : 6





## మానకొండూరు ఎమ్మెల్యేను కలిసిన సురిగీ



**మునుగోడు, జూన్ 25 (మనం న్యూస్):** చంపపేట్ అంకిత్ హాస్పిటల్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సురిగి నరసింహ గౌడ్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్,హైకోర్టు అడ్వకేట్ కృష్ణయ్య, పాల్గొన్నారు.

# కబళిస్తున్న క్షయ





- టీబి వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలి
- నిర్లక్ష్యం చేస్తే ప్రాణం పోతుంది
- టీబీ వ్యాధి ఊపిరితిత్తులకు 80శాతం,ఇతర భాగాలకు 20శాతం సోకుతుంది
- దేశంలో లక్ష మందిలో 188 మంది ఈ వ్యాధిని బారిన పడుతున్నారు
- కేంద్ర ప్రభుత్వం టీవీ ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని చేపడుతుంది
- సరైన అవగాహన చికిత్స ద్వారా వ్యాధిని నయం చేసుకోవచ్చు

– నల్లగొండ, మనం ప్రతినిధి

2 లో

# ప్రకృతి విపత్తులకు మానవుడే కారణం

2 లో



- పరిసరాలను కలుషితం చేస్తున్న మానవులు
- వర్షాలు సరైన సమయానికి పడక ఇబ్బందులు
- రానున్న కాలంలో మానవుని మనవడకే ప్రమాదం

– మునుగోడు, మనం న్యూస్



3 లో

– భువనగిరి, మనం న్యూస్

# భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

# పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి 25 వేలు ఆర్థిక సాయం



**మఠంపల్లి, జూన్ 25 ( మనం న్యూస్):** మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యొక్క అభివృద్ధి మరియు మౌలిక వసతుల కల్పన కొరకు ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు (2004-05 ఛీఖ్ఖ బ్యాచ్) 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీతా శ్రీనివాసరావుకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలను గుర్తు పెట్టుకొని ఆ పాఠశాల యొక్క ఉన్నతి కోసం పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని అలాగే ఈ పాఠశాల యొక్క ఉన్నతికి మరియు విద్యార్థుల సంఖ్యను పెంచుతూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దటంలో కీలక పాత్ర పోషిస్తామని తెలియజేయడం జరిగింది. అలాగే పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గవర్నమెంట్ పాఠశాలల్లో అత్యంత విద్యార్హత కలిగిన ఎంతో సబ్జెక్టు మరియు అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారు.కాబట్టి ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి గవర్నమెంట్ పాఠశాలను విస్మరించకుండా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల అనుభవాన్ని ఉపయోగించుకొని మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటను ఏర్పరచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందము మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కూల్ డ్రింక్స్ షాప్ లో చోరీ

- **లక్ష రూపాయల నగదు, 7 గ్రాముల బంగారు ఉంగరం అపహరణ**



**నేరేడుచర్ల జూన్ 25 మనం న్యూస్:** మూసి ఉన్న కూల్ డ్రింక్ షాప్‌లో దొంగలు పడి లక్షన్నర విలువ గల డబ్బులు బంగారం ఎత్తుకెళ్లిన సంఘటన నేరేడుచర్ల పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని జాన్ పహాడ్ రోడ్ లో కంది బండ హరిబాబు జెపిఎస్ కూల్ డ్రింక్స్ షాప్ లో మంగళవారం రాత్రి దొంగతనం జరిగింది. రోజు లాగానే బుధవారం ఉదయం దుకాణం తెరిచి చూసేసరికి దుకాణంలోని వస్తువులన్నీ చిందరవందరగా పడ్డాయని,దుకాణం వెనుక భాగం నుండి దొంగలు గోడ దూకి తలుపులు పగలగొట్టి లోపలికి వచ్చిన ఆనవాళ్లు ఉన్నట్లు తెలిపారు.దుకాణ కౌంటర్ బీరువాలో ఉన్న సుమారు లక్ష రూపాయలు నగదు, 7 గ్రాముల బంగారు ఉంగరం అపహరించినట్లు తెలిపారు. దొంగలు చినిగిపోయి ఉన్న 10, 20 రూపాయల నోట్లను బయట వదిలేశారని, షాప్ వెనకాల ఉన్న నవారు మంచం గోడకు నిలబెట్టి దాని మీద నుండి పారిపోయినట్లు తెలిపారు.వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు తనిఖీలు నిర్వహించి, జిల్లా క్లూ టీం కు సమాచారం అందించారు.క్లూ టీం సభ్యులు వచ్చి దొంగతనం జరిగిన తీరును పరిశీలించి, వేలిముద్రల సేకరణ నిర్వహించారు.అనంతరం బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎస్బీఐ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

- **తలసేమియా బాధితులకు అండగా ఉద్యోగులు**

**సూర్యాపేట, జూన్ 25 (మనం ప్రతినిధి):** తలసేమియా బాధితుల కోసం ఎస్బీఐ ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని ఎస్బీఐ సూర్యాపేట రీజినల్ మేనేజర్ బి.అనిల్ కుమార్ అన్నారు.జులై 1న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల ఎస్బీఐ టౌన్ బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం మాట్లాడారు... అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని గత ఏడు దశాబ్దాలుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తూ చేరువైందని అన్నారు.అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకొని ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తూ బ్యాంకింగ్ రంగంలో ముందుందని తెలిపారు.రైతులకు, విద్యార్థులకు, మహిళా సంఘాలకు,వ్యాపార రంగాల వారికి వివిధ రకాల రుణాలను అందించి వారి అభివృద్ధికి తోడ్పడుతూ ముందుకు సాగుతున్నామన్నారు.పలు సామాజిక సేవా కార్యక్రమాలను కూడా ఎస్బీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.మెగా రక్తదాన శిబిరం ద్వారా ఎస్బిఐ ఉద్యోగులు తలసేమియా బాధితులకు అండగా నిలబడటం అభినందనీయమని కొనియాడారు. 105 మంది ఉద్యోగులు రక్తదానం చేసినట్లు చెప్పారు. ఎస్బిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్బీఐ ఉద్యోగుల రీజినల్ సెక్రెటరీ అయితగోని మహేష్, ఎస్బీఐ ఆఫీసర్స్ రీజనల్ సెక్రెటరీ విజయభాస్కర్, సేవా ఏజీఎస్ సురేందర్, టౌన్ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్.ఫణి కుమార్, హెచ్ఆర్ మేనేజర్ విఠల్ బాబు, కిషోర్, క్రాంతి, అనిల్, మెడికల్ ఆఫీసర్ రాజ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# టీబీ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి...

టీబి ( క్షయ) వ్యాధి ప్రాణాంతకం కాకపోయినప్పటికీ నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు హరిస్తుంది. అందుకే టీబి వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలి. పూర్వకాలంలో టీబి వ్యాధి సోకినవారు సరైన చికిత్స, మందులు లేక జబ్బు తీవ్రతరమై బతికినన్ని రోజులు తీవ్ర అవస్థలు పడి చివరకు చనిపోయేవారు. కానీ ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. టీబి సోకితే ఇప్పుడు ఎవరు చనిపోరు. కానీ టీబినే కదా అని నిర్లక్ష్యం చేస్తే మాత్రం చనిపోవచ్చు. ప్రస్తుతం పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం, వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలు, అన్ని రోగాలకు అత్యంత ఆధునిక చికిత్సలు వచ్చిన నేపథ్యంలో టీబి వ్యాధి సోకినప్పటికీ ఒకటిన్నర సంవత్సర కాలంలోనే పూర్తిగా నయమైపోతుంది. అసలు టీబి అనేది 'మైకో బాక్టీరియమ్ ట్యూబర్ క్లోసిస్' అనే బ్యాక్టీరియా ద్వారా వస్తుంది. ఈ వ్యాధి ఊపిరితిత్తులకు 80 శాతం, ఇతర అవయవాలకు 20% సోకుతుంది. టీబి సోకిన వ్యక్తి దగ్గినా లేదా తుమ్మినా ఇతరులకు కూడా ఈ వ్యాధి సంక్రమిస్తుంది.ఎడతెరిపి లేకుండా దగ్గు ఉన్న వారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ,లేదా ఆస్పత్రిలో డాక్టర్లకు చూయించుకోవాలి. డాక్టర్ల సలహాలు, సూచనల మేరకు నిరంతరం క్రమం తప్పకుండా మందులు వాడితే టీబి తప్పనిసరిగా తగ్గిపోతుంది. మరి టీబి ప్రాణాంతకం కానప్పుడు ఇప్పుడు దాని గురించి చర్చించుకోవాల్సిన అవసరం ఏముందని మీకు సందేహం కలగవచ్చు .అయితే ఇటీవల కాలంలో కొన్ని ప్రాంతాలలో టీబీ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగిపోతున్నది.

అందుకే దేశవ్యాప్తంగా టీబీని సమూలంగా నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం 'టిబి ముక్త్ భారత్' అనే కార్యక్రమాన్ని చేపట్టింది.ఒకసారి టీబి పరిస్థితిని గమనించినట్లయితే లక్ష మందిలో 188 మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు.అందులో 36 మంది చనిపోతున్నారు. దీనిని బట్టి టీబి తీవ్రతను మనము అర్థం చేసుకోవచ్చు. టీబీ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణం పోవడం ఒక ఎత్తైతే , టీబి సోకిన వ్యక్తి కుటుంబం సంవత్సరానికి 13 నుండి 17% ఆదాయం కోల్పోతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇక నల్లగొండ నల్లగొండ జిల్లాలో టీబి వ్యాధిని పరిశీలించినట్లయితే 2024 సంవత్సరంలో జిల్లాలో ఈ వ్యాధి బారిన పడినవారు 2426 మంది ఉండగా, అందులో 66 మంది చనిపోయారు. ఇక ఈ సంవత్సరం జనవరి నుండి మే వరకు 981 మందికి ఈ వ్యాధి సోకగా, అందరూ మందులు వాడుతున్నప్పటికీ అందులో 10 మంది చనిపోయారు. నల్గొండ జిల్లాలో క్షయ వ్యాధి నియంత్రణకు జిల్లా యంత్రాంగం అత్యాధునిక పరికరాలతో వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం, టీబీ వ్యాధి సోకిన వారికి చికిత్స అందించడం ,టీబీ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టడం వంటి అనేక కార్యక్రమాలను చేస్తున్నది. జిల్లావ్యాప్తంగా 7 టీబి యూనిట్లను ఏర్పాటు చేసింది. క్షయ వ్యాధిని పరీక్షించి నిర్ధారించేందుకు గాను 23 మైక్రోస్కోపిక్ కేంద్రాలువఏర్పాటు చేయడం జరిగింది. అలాగే జిల్లాలో ఒక సిబి నాట్ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు, నల్గొండ మెడికల్ కళాశాల, దేవరకొండ ఏరియా ఆసుపత్రి, మిర్యాగూడ ఆస్పత్రి, నార్కెట్ పల్లి కిమ్స్ హాస్పిటల్, నకిరేకల్ ఏరియా ఆసుపత్రి, మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి తదితర ప్రాంతాలలో 6 'ట్రూ నాట్' కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఇక CY &TB (గుప్త క్షయ వ్యాధి) ని గుర్తించడానికి నిర్వహించే ఒక చర్మపరీక్ష. గుప్త క్షయ వ్యాధిని వేగవంతంగా గుర్తించేందుకు అలాగే ఖచ్చితమైన రోగనిర్ధారణకు ' నిర్వహించే పరీక్ష. ఈ సౌకర్యం కూడా నల్గొండ జిల్లాలో అందుబాటులో ఉంది. ఇక టీబి వ్యాధి బారిన పడిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. 6 నెలల నుండి 18 నెలలపాటు క్రమం తప్పకుండా మందులు వాడితే సరిపోతుంది. ఈ మందులు కూడా ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుంది. అంతేకాకుండా టీబి వ్యాధి బారిన పడిన వ్యక్తి ఎలాంటి పనిచేయడానికి శక్తి ఉండదని గుర్తించి కేంద్ర ప్రభుత్వం'నిక్షయ పోషణ యోజన' కింద నెలకు 1000/- రూపాయల చొప్పున పోషణ భత్యం పేరున టిబి సోకిన వ్యక్తి బ్యాంకు ఖాతాలో క్రమం తప్పకుండా జమ చేస్తున్నది.2025 సంవత్సరాంతానికి టీబి కేసులను లక్షకు 44 కు తగ్గించాలని, అలాగే మరణాలను 3 కు తగ్గించాలని, టీబి వ్యాధి సోకిన వ్యక్తి కోల్పోయే ఆదాయాన్ని సున్నా చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించడం జరిగింది.

ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వం టీబీ ముక్తి భారత్ అభియాన్ అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. ఈ కార్యక్రమం 2025, మే 26 న ప్రారంభమైంది. ఈ కార్యక్రమం కింద టీబి కేసుల గుర్తింపును వేగవంతం చేయడం, మరణాలు తగ్గించడం, కొత్త కేసులు రాకుండా నిరోధించడం, స్క్రీనింగ్, ఎక్స్ రే నాట్ పరీక్షలు 100 కి 100 శాతం జనాభాకు నిర్వహించేలా చూడడం వంటి కార్యక్రమాలను తీవ్రతరం చేసింది. ప్రత్యేకించి మన జిల్లాలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో వైద్య ఆరోగ్యశాఖ టి బి వ్యాధి సోకేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలపై ఎక్కువ ఫోకస్ పెట్టింది. ప్రత్యేకించి మారుమూల గిరిజన ప్రాంతాలలో నిర్లక్ష్యం కారణంగా టి బి కేసులు పెరిగిపోకుండా అవగాహన కల్పించడం, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల స్థాయిలోనే అనుమానం ఉన్న టీబి కేసులను గుర్తించి పరీక్ష కేంద్రాలకు పంపించడం, టీబి నిర్ధారణ అయితే తీసుకోవాల్సిన చికిత్స వంటి వాటి పట్ల వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించి నిరంతరం వారు మందులు వాడేలా పర్యవేక్షించడం చేస్తున్నారు. అంతేకాక ప్రతివారం జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఈ అంశంపై సమీక్షించి నల్గొండ జిల్లాను క్షయ రహిత జిల్లాగా చేసేందుకు కృషి చేస్తున్నారు.


**- ఉప్పల వెంకటేశ్వర్లు,సహాయ సంచాలకులు, సమాచారశాఖ,నల్గొండ.**

# ప్రకృతి విపత్తులకు మానవుడే కారణం

మొదటిపేజీ తరువాయి...

మనిషి జీవితంలో బ్రతకడానికి గాలి, నీరు, ఆహారం, ఎంతో ముఖ్యం అయితే మానవుడు డబ్బు, వ్యామోహంలో పడి చెడు అలవాట్లకు బానిసై అన్ని కలిసితం చేస్తున్నాడు, తినే తిండి, పీల్చే గాలి, తాగే నీరు సహజ వనరులను సైతం మండలంలోని రహదారి వెంబడి ఉన్న పెద్దవాగును భూస్థాపితం చేస్తున్నారు, భూమిని భూమిలో పండే పంటలను రసాయనాలతో నింపేస్తున్నాడు, సగటు మనిషి జీవితం పూర్వం మన తాతల కాలానికి 100- 110 సంవత్సరాలు బ్రతికేవారు, ఇప్పుడు తరాలు మారుతు వస్తున్న కాలంలో 50 --60 సంవత్సరాలకే మనిషి జీవితం ముగిసిపోతుంది, మానవుడు చేసే పాపాలకు ప్రకృతి కూడా భయపడుతుంది, అందుకే వర్షాలు పడకపోవడం, పంటలు సరిగ్గా పండక పోవడం కారణం. ప్రభుత్వాలు హరితహారం మొక్కలు నాటమని చెబుతుంటే అందులో కొంత శాతం నాటి ఎక్కువ శాతంలో చెట్లను కొట్టేసి భూమిని చదును చేస్తున్నారు, మనిషికి ఉన్న అత్యాశతో పూర్వకాలం నాటి బావులను, పూడ్చి వేస్తున్నాడు, చెట్లను తొలగించి వర్షాలు కురవాలంటే ఎలా కురుస్తాయి దానికి తోడు పెరుగుతున్న కాలుష్యం కిష్టాపురంలోని కెమికల్ ఫ్యాక్టరీలు, ప్లాస్టిక్ వినియోగం, రసాయనాలు కెమికల్ తో పండించిన పంటలు, మానవుడు చేసే తప్పిదాల వల్లే ఆయుషు సగానికి ముగిసిపోతుంది, ఆరోగ్యంగా జీవించాల్సిన మానవులు గురుకుల పరుగుల జీవితంలో పరిగెడుతున్నాడు, మనిషికి ఆశ కంటే అత్యాశ ఎక్కువై మనిషిని మనిషిగా చూడలేకపోతున్నాడు, పలకరింపులు, బంధాలు, మర్యాదలు కరువయ్యాయి, మనిషి ఆలోచన విశాల పుట్టగా మారింది, ఈగో, కోపం, పగ, ప్రతీకారాలు, ఈర్ష్య అసూయ, మనిషి జీవితంలో ఎక్కువ అయ్యాయి, మనిషి మనిషిగా బ్రతకాల్సిన మానవుడు ఒకరికింద బానిసలాగా బతుకుతున్నాడు, దేనినైనా నిలబెట్టి సత్తా శక్తి ఒక మానవుడికే సాధ్యం అలాంటిది అత్యాశతో అన్ని ప్రకృతి పర్యావరణ వనరులను నాశనం చేస్తున్నాము, మనిషిలో మార్పు రాకపోతే అన్ని విధ్వంసాలకు కారకుడు అవుతున్నాడు, పర్యావరణాన్ని ప్రకృతినీ కాపాడాల్సిన మానవుడు అత్యాశతో కలుషితం చేస్తున్నాడు.

# లిటిల్ ఫర్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను సీజ్ చేసిన విద్యాశాఖ అధికారులు






**చండూర్, జూన్ 25 (మనం న్యూస్):** చండూరు మున్సిపాలిటీలోని లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ సి బి ఎస్ ఇ స్కూల్ గత సంవత్సరం నుండి విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న సందర్భంగా పాఠశాలను సందర్శించి, రికార్డులను పరిశీలించి, ప్రభుత్వ అనుమతులు లేవని తేలిన పిదప పాఠశాలను మూసివేయనైనది. ఈ సందర్భంగా సీఎంఓ కె. రవీందర్, ఎంఈఓ ఉట్కూరు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.... తల్లిదండ్రులు మీ పిల్లలను ఇలాంటి పాఠశాలలో చదివించడం వలన భవిష్యత్తులో మీ పిల్లలకు స్టడీ కండక్టర్ సర్టిఫికెట్ గాని, టీసీలు గానీ పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొనడం జరిగింది. కాబట్టి అట్టి పాఠశాలలో అడ్మిషన్స్ పొందవద్దని తెలియజేస్తున్నామన్నారు. ఈరోజు వీరు లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ స్కూల్ ను సందర్శించి మూసివేయనైనది. మళ్లీ ప్రభుత్వ అనుమతి లేకుండా లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ స్కూల్ ని నడిపినట్లయితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కామ్రేడ్ ఉప్పల వీరారెడ్డి 7 వర్ధంతి వేడుకలు



**చింతలపాలెం, జూన్ 25 (మనం న్యూస్):** సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనం లో (సిపిఐ కార్యాలయంలో) నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్న వీరారెడ్డి విగ్రహానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ, వీరారెడ్డి చింతలపాలెం మండల కేంద్రంలో అనేక పోరాటాలు నిర్వహించి పేదలకు భూములు పంచడం దళితులకు ఇంటి స్థలాలు అందించడం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నిత్యం ప్రజల కోసం పాటుపడ్డ వ్యక్తి అని అన్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రస్తుతం ఉన్న యువత వీరా రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గళాలుగా కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లాకార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సృజన రాష్ట్ర కౌన్సిల్ వెల్లాల రాములు జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి చింతలపాలెం మండల సిపిఐ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైనేజీ లేక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు




**మునుగోడు, జూన్ 25(మనం న్యూస్):** మండల పరిధిలోని రావి గూడెం గ్రామంలో ఎస్సీ కాలనీలో నివాసముంటున్న ప్రజలకు అక్కడ డ్రైనేజీ లేకుండా ఉంది రోడ్డు వెంబడి వచ్చే మురుగునీరు ఇండ్లలోకి ప్రవహిస్తుండడంతో దుర్వాసనకు అక్కడే కుక్కలు పందులు తిరుగుతుండడంతో అసలే వానకాలం సీజన్ చిన్న పిల్లలు రోగాల బారిన పడక తప్పదని అంటున్నారు, అక్కడ నివాసం ఉంటున్న కాలని వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు, దీనిపై అధికారులు, నాయకులు చొరవ తీసుకొని డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నేటి నుండి వారాహి నవరాత్రోత్సవాలు



**సూర్యాపేట, జూన్ 25 (మనం ప్రతినిధి):** నేటి నుంచి పిల్లలమర్రి మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయంలో వారాహి అమ్మవారి నవరాత్రోత్సవ తృతీయ వార్షికోత్సవాలు ప్రారంభం కానున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి, శివాలయాల వంశపారంపర్య అర్చకులు మునగలేటి సంతోష్ శర్మలు బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుంచి పూజ ప్రారంభమవుతుందన్నారు. వారాహి దీక్షను స్వీకరించే భక్తులు దీక్ష వస్త్రాలు, పూజా సామాగ్రితో సకాలంలో దేవాలయంలో ఉండాలన్నారు. పూర్తి వివరాలకు 90522777297 నెంబర్ను సంప్రదించాలన్నారు.

# బావిలో పడి వృద్ధుడు మృతి



**గుండాల, జూన్ 25 (మనం న్యూస్):** మండలంలోని నూనెగూడెం గ్రామానికి చెందిన తూణం నరసయ్య (70) బుధవారం ఉదయం ప్రమాదవశాత్తు బావిలో జారిపడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నరసయ్య వ్యవసాయ బావి వద్ద తనకున్న చిన్న లేగ దూడ బావిలో పడిపోయే క్రమంలో దూడను రక్షించే సందర్భంలో ప్రమాదవశాత్తు బావిలోకి జారి పడటంతో తలకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై సైదులు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**ఆత్మకూర్(ఎం), జూన్ 25 (మనం న్యూస్):** ఆత్మకూర్ మండలం సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చెంగోజు రామాచారి బుధవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత మరియు జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్ రాజు, ఆలేరు నియోజకవర్గ నాతి మల్లికార్జున్ గౌడ్, మండల నాయకులు యాస మహేందర్ రెడ్డి, గట్టు విశాల్, పంజాల రాజ గౌడ్, లోడి ప్రదీప్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు పన్నాల వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ పల్లెర్ల సత్యానారాయణ, నాయకులు కొలను అంజిరెడ్డి, వల్లల రాములు, బత్తుల లక్ష్మీనారాయణ, మందుల పరశురాములు, బొల్లెపల్లి శ్రీహరి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, భూత రాజు చంద్రయ్య, కొలను కృష్ణారెడ్డి, వాకిటి నర్సిరెడ్డి, మందుల బిక్షపతి, మందుల కిష్టయ్య, మందుల కృష్ణంరాజు, మందుల రాజు, మందుల అనిల్, మందుల గణేష్, కొలను మల్లారెడ్డి, పన్నాల సిద్ధరంజన్ రెడ్డి, బల్లెపు బన్నీ, దాసరి సాయికుమార్ పాల్గొన్నారు.

# భవాని మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసుల పంపిణీ



**పెన్ పహాడ్ జూన్ 25 (మనం న్యూస్):** మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలోని భవాని మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ గాయం సురేందర్ రెడ్డి అధ్యక్షతన ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనపు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలకు విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడానికి ఈ ఫౌండేషన్ స్థాపించామని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను అందుకని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు తాడూరి లింగయ్య, గుండు లింగయ్య, చెవుగాని అంజయ్య, చింతకాల నరేష్, కరుణాకర్, గుండు నరేష్, భార్గవాచారి, సాలం అంజయ్య, శ్రీకాంత్, పొడిశెట్టి ధన మూర్తి, సందీప్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న లారీ డ్రైవర్ మృతి



**నేరేడుచర్ల, జూన్ 25 (మనం న్యూస్):** లారీ ఢీకొని ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా దామరచర్ల కు చెందిన వెలిదండ శివ అనే లారీ డ్రైవర్ బుధవారం ఉదయం తన అత్తగారు ఊరైన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు.మార్గమధ్యలో నేరేడుచర్ల పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు రాగానే,హుజూర్ నగర్ వైపు నుండి వస్తున్న లారీ, లారీ డ్రైవర్ ధరావత్ హేమ కుమార్ లారీని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి శివ నడుపుతున్న ద్విచక్ర వాహనానికి ఎదురుగా టక్కరి ఇవ్వగా శివకు కుడికాలు కు మరియు ఇతర చోట్ల తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే 108 అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందారు.. మృతుడి భార్య వెలదండి రాజ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

# కార్మికులను నష్టపరిచే లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి



**పెన్ పహాడ్, జూన్ 25 (మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం కార్మికుల నష్టపరిచే లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం స్థానికంగా మధ్యాహ్న భోజన కార్మికులు జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడానికి సమ్మెలో పాల్గొంటున్నట్లు ఎంఈఓ నకిరే కంటి రవికి సమ్మె నోటీసును అందించి మాట్లాడాలి మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని వంట గ్యాస్ షెడ్యూలు సామాగ్రిని నిత్యవసర సరుకులను ప్రభుత్వమే అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బారిసత్వంలోకి నెట్టే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని వంట కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని అనేక సమస్యలతో జులై 9న జరగబోయే సార్వత్రిక సమ్మెను మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షులు రాలు నీలకంఠం సరస్వతి,శ్రావణి, సరిత,రాజ్యం,లక్ష్మి,ప్రమీల, గోవిందమ్మ, ఆదెమ్మ, వెంకటమ్మ,ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి, జూన్ 25 (మనం న్యూస్):** భూ భారతి రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మండల తహసీల్దార్ లను ఆదేశించారు. బుధవారం రోజున మినీ మీటింగ్ హాల్ మండల తహసీల్దార్ లతో భూ భారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్, డేటా కరెక్షన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని,దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాలన్నారు.అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జక్కిడి శివచరణ్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసిన శివరాత్రి మత్స్యగిరి



**మోటకొండూరు, జూన్ 25 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ని మర్యాదపూర్వక కలిసి సన్మానించిన మూటకొండూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ ప్రవీణ్ పాల్గొన్నారు.

# గొర్రెల మేకల పెంపకందారుల మండల కమిటీ ఎన్నిక



**ఆత్మకూర్(ఎం), జూన్ 25 (మనం న్యూస్):** గొర్రెల మేకల పెంపకదారుల సంఘం సభ్యులు ఆత్మకూరు పీఏస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ఆధ్వర్యంలో గొర్రెల మేకల పెంపకదారుల సంఘం ఆత్మకూరు నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులు నర్రాముల గణేష్, ప్రధాన కార్యదర్శి దయ్యాల బీరయ్య ఉపాధ్యక్షులు కోరే యాదగిరి, ఉపాధ్యక్షులు కోసన శ్రీశైలం, గౌరవ సలహాదారులు మజ్జిగ రాంబాబు, సహాయ కార్యదర్శి దుర్గం యాదమల్లు, సహాయక కార్యదర్శి చిన్నం లక్ష్మయ్య, కోశాధికారి కవిడే నరసింహను ఏకగ్రీవంగా ఎనుకున్నారు.

# తెగిపడిన హై టెన్షన్ విద్యుత్ వైరు

- తప్పిన పెను ముప్పు



**నాగార్జునసాగర్, జూన్ 25 (మనం న్యూస్):** హిల్ కాలనీలోనిఆఫీసర్స్ క్లబ్ పక్కన 33 కే వి విద్యుత్ వైరు తెగి గోడ మీద పడటంతో పెను ప్రమాదం తప్పింది. గోడ పక్కనే జాతీయ రహదారి 565 ఉండటం అసమయంలో అక్కడ మనుషులు కానీ ఏ వాహనాలు కానీ రాకపోకలు సాధించకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది.ఇది చెన్నై, హైదరాబాద్, కర్ణాటకవైపు వెళ్లే వాహనాలకు ప్రధాన రహదారి కావడం, అందునా పర్యాటక కేంద్రం కావటంతో నిత్యం విహార యాత్రికులు, అనేక తేలికపాటి వాహనాలు, భారీ వాహనాలు, అతి భారీ వాహనాలు, స్కూలు బస్సులతో పాటు నిత్యం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులు ప్రయాణికులతో అత్యంత రద్దీగా రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. ఆ పక్కనే హై టెన్షన్ విద్యుత్ వైరు తెగి పడిపోయి ఉండటంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది.గతంలోపైలాన్‌కాలనీ ఆటో స్టాండ్ వద్ద ఇలానే విద్యుత్ వైర్లు తెగి ఆటో మీద పడటంతో పెన్షన్ కోసం ఆటోలో కూర్చున్న వృద్ధురాలు అక్కడికక్కడే మరణించగా గతంలో ఇదే ప్రాంతంలో పందులపై పడడంతో అవి అక్కడి కక్కడే మరణించడంజరిగింది,ప్రస్తుతం అక్కడ మనుషులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది జరగబోయే ముప్పును గుర్తించి ప్రమాద గంటికలు మ్రోగక ముందే తెగిపోయిన హై టెన్షన్ విద్యుత్ వైర్లు పునరుద్ధరించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# బాలికల రక్షణ పై ప్రత్యేక దృష్టి




- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ

**మిర్యాలగూడ, జూన్ 25 (మనం న్యూస్):** బాల్య వివాహాలను నియంత్రించి... లైంగిక దాడులపై అవగాహన కల్పించడంతో పాటు... వారికి సరైన విద్య, ఆరోగ్యం అందించే విధంగా ఐసీడీఎస్ అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం దుబ్బతండా మహాత్మ జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో 'ఆడపిల్లల సాధికారికత' పై ఏర్పాటు చేసిన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బాలికలు వ్యక్తిగత ఆరోగ్యం, రుతుక్రమ సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. మొబైల్ వాడకం తగ్గించి ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని కోరారు. బాల్యవివాహాలను చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో కృష్ణవేణి, సీడీపీవో మమత, ఐసీపీఎస్ వెంకన్న, డిస్టిక్ ఫిషరీస్ ఆఫీసర్ చరిత, ఎంఈవో బాలు నాయక్, డాక్టర్లు రవికుమార్, మోయిద్, ప్రిన్సిపల్ ఉమాదేవి తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు కుట్టు మిషన్లు



**నాగార్జునసాగర్, జూన్ 25(మనం న్యూస్):** నాగార్జునసాగర్ లోని పైలాన్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలకు బాల భవన్ ఆధ్వర్యంలో బుధవారంరెండు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు మాట్లాడుతూ తమ విద్యార్థులకు ఈ కుట్టు మిషన్లు స్వతహాగా చేతి పనులు నేర్చుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అందుకు వారికి చేతి పనులు అల్లికలు నేర్చుకుంటానికి జిల్లా బాలభవన్ ద్వారా చేతి పనులు అల్లికలు నేర్చుకునేందుకు జిల్లా బాలభవన్ ద్వారా ఒక శిక్షకుడిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఈ విద్యా సంవత్సరం నుండి వ్యాధులకు తమ పాఠశాలలో కరాటే, డ్రాయింగ్, డాన్స్, కంప్యూటర్ నేర్చుకొనుటలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని ఇన్ని వసతులు ఉన్న తమ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను నేర్పించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బాల భవన్ సూపరింటెన్డెంట్ శ్రీబాలు, మధుసూదన్, ఉపాధ్యాయులు రాజబాబు, లాలు, అంజయ్య శ్రీనివాసరెడ్డి, భాగ్య, అజయ్ రాణి నరేష్ లు పాల్గొన్నారు.

# క్రైస్తవులపై అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు





**మునుగోడు, జూన్ 25(మనం న్యూస్):** క్రైస్తవులపై నిరాధారమైన ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆల్ ఇండియా క్యాథలిక్ క్రిస్టియన్ డెవలప్మెంట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు సంద బాలస్వామి, ఉపాధ్యక్షులు మార్నేని ప్రభాకర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ, తేదీ 25- 06-2025 రోజున ఒక తెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవం నిరాధారమైనదని పేర్కొన్నారు.నల్లగొండ బిషప్ దమన్ కుమార్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు అవాస్తవమని కొందరు ఆయనపై బురద చల్లుతున్నారని ఆరోపించారు.క్రైస్తవ మతస్థుల మీద లేని పోనీ ఆరోపణలు చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని త్వరలోనే వారికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. క్రైస్తవులకు ఎల్లప్పుడూ ఆల్ ఇండియా క్యాథలిక్ క్రిస్టియన్ డెవలప్మెంట్ అసోసియేషన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# పర్యావరణం పరిరక్షణ అందరూ బాధ్యత

- ప్లాస్టిక్‌కు పర్యావరణానికి పెను ప్రమాదం
- తహసిల్దార్ ఎన్ నరేష్



**మునుగోడు, జూన్ 25(మనం న్యూస్):** ప్లాస్టిక్ పర్యావరణ ,ప్రపంచానికి పెను ప్రమాదం మానవాళి తప్పిదలే పర్యావరణానికి హానికరం ఉందని మునుగోడు తహసిల్దార్ నేలపట్ల నరేష్ అన్నారు, మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ అరికట్టందే పర్యావరణాన్ని కాపాడలేమని ప్రతి ఒక్కరు గుర్తించి ప్లాస్టిక్ ను అరికట్టాలని ఆయన విద్యార్థులకు సూచన చేశారు, ఈ సందర్భంగా విద్యార్థులు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో. ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణాన్నికాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు విద్యార్థులు యువకులు ప్రజలు పర్యావరణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు, సకల చరాచరా జీవులకు జీవం పోసిన పర్యావరణం మానవ తప్పిదలు స్వార్థ ప్రయోజనాల కోసం వాడకుండా ప్రజల జీవరాశుల మొనగాడు కోసం ప్రకృతిని కాపాడాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంజయ్య,కుడుతాల రత్నయ్య,సుధాకర్, తదితరులు, పాల్గొన్నారు.

# రైతు వేదిక ఎదుట రైతు సంబరాలు



**అత్మకూరు(ఎం), జూన్ 25 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా 9,000 కోట్ల రూపాయలను అకౌంట్‌లో వేసిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఅండెం సంజీవరెడ్డిల ఆదేశానుసారం ఆత్మకూరు ఎం మండలంలోని రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక రైతు వేదిక వద్ద స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తాజా మాజీ జడ్పీటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, మండల బీసీ సెల్ అధ్యక్షులు కట్టేకోల హన్మంతు గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మా రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మండల నాయకులు తండ శ్రీశైలం గౌడ్, నర్సి రెడ్డి, ఎద్దు వెంకటేశ్వర్లు , రంగ స్వామి, యెలగందుల శ్రీను, కోరే మల్లేశం, కొండపల్లి ముత్యాలు, దిగోజు యాదగిరి, పబ్బతి పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**ఆత్మకూర్(ఎం), జూన్ 25 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో ఇటీవల వివిధ అనారోగ్య కారణాలవల్ల ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి నిధుల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సహకారంతో మేడి శైలజకు 38,000 వేల రూపాయల చెక్కును తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, ఎండి జమాల్, ఏనుగు శ్రీనివాసరెడ్డి, వస్తుపుల పెద్ద బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల



**ఆత్మకూరు(ఎం), జూన్ 25 (మనం న్యూస్):** మండలంలోని తుక్కాపురం మదిరే పోసాణికుంటకు చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ సుధాకర్ రెడ్డి ఇటీవల ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకొని స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతుడు సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ప్రధాన కార్య దర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మండల నాయకులు నాగం లక్ష్మా రెడ్డి, తండ శ్రీశైలం గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, మరుపాక బిక్షమ్, మరుపాక సారయ్య, నోముల వెంకటేష్, నోముల వెంకట్ రెడ్డి, బూరెడ్డి మల్లా రెడ్డి, సామ మహేందర్ రెడ్డి, సుడి తీర్మాల్ రెడ్డి, సుడి నర్సి రెడ్డి, సామ సత్తి రెడ్డి, దొంతర బోయిన భాస్కర్, రంగ స్వామి, తుమ్మల వీరా రెడ్డి, ఎద్దు వెంకటేష్, పాశం అనంత రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వలిగొండ హై స్కూల్‌లో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

- ఏర్పాటు చేసిన లీగల్ సర్వీస్ టీమ్




**ఆత్మకూర్(ఎం), జూన్ 25 (మనం న్యూస్):** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం వలిగొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల లీగల్ సర్వీస్ రామన్నపేట ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కం మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ సమక్షంలో లీగల్ సర్వీస్ టీం సభ్యులు విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యుగంధర్ గౌడ్ మరియు ఎక్సైజ్ శాఖ మోత్కూర్ ఎస్సై క్రాంతి వారి సిబ్బందితో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హాజరైన అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని, సమాజంలో మార్పు రావడానికి విద్యార్థులు పునాది అని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంలో విద్యార్థులు అలవాటు పడి వారి జీవితాలను అయోమయంలో పడేసుకుని కుటుంబాలను రోడ్డు పాలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదిగి తరతరాలు చెప్పుకునే విధంగా అభివృద్ధి చెందాలని కొనియాడారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలనుసారం నందు ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ మరియు ఎంపవర్మెంట్ కమిటీ ను అక్క అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఇన్చార్జి టీచర్ స్వామి రాజు, ఉపాధ్యాయ బృందం, లీగల్ సర్వీస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, పోలీస్ శాఖ సిబ్బంది, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

- **సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను**



**హుజూర్ నగర్,జూన్ 25, మనం న్యూస్:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను అన్నారు.బుధవారం హుజూర్ నగర్ పట్టణంలో మున్సిపాలిటీ కార్మికులతో కలిసి శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.దేశంలో కార్మిక వ్యతిరేక పాలన కొనసాగుతుందని మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపైన జూలై 9న దేశవ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు రోడ్లెక్కి నిరసన తెలియజేయాలని చిన్న పెద్ద పరిశ్రమలలో అని పనులను బంద్ చేసి నిరసన తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులకు పని భద్రత లేకుండా సమయపాలన 12:00 గంటలకు పెంచుతూ కార్మిక చట్టాలను సవరణ పేరుతో నాలుగు కోడ్ లు విభజించి కార్మికుల తీవ్ర అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును రద్దు చేస్తూ యాజమాన్యం ఇచ్చిందే తీసుకోవాలి తప్ప అడిగే హక్కు లేకుండా చేస్తూ దుర్మార్గమైన ఆలోచనతో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చింతకాయల మల్లయ్య పంగ,వెంకటి, మున్సిపాలిటీ కార్మికులు మెరిగ దుర్గారావు,సైదులు,అమరారపు సైదులు, కర్నే రాంబాయి, గోపాల్ దాస్ వీరబాబు, మీసాల కుమారి, దేవకరణ, రాములు,సోమపంగు చంద్రకళ, పోనుగుపాటి శ్రీను, తదితరులు,పాల్గొన్నారు.

# డ్రం సీడర్,వెదజల్లే పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు



- **శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ మహేంద్ర కుమార్**

**గరిడేపల్లి,జూన్ 25,(మనం న్యూస్):** వరి సాగులో డ్రం సీడర్ తో పాటు వెదజల్లే పద్ధతులను పాటించినట్లయితే రైతాంగం అధిక దిగుబడులను సాధించవచ్చు అని భారతీయ వరి పరిశోధనా స్థానం పంటల ఉత్పత్తి విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ మహేంద్ర కుమార్ పేర్కొన్నారు.గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లోని కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం రాజేంద్రనగర్ లోని ఐ.సి.ఏ.ఆర్ భారతీయ వరి పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి.ఎస్.ఆర్ ఫండ్ సహకారంతో ఓరి సాగులో నేరుగా విప్పే పద్ధతిపై రైతులకు శిక్షణ కల్పించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన రైతుల నిర్దేశించి మాట్లాడుతూ వరి సాగులో డ్రం సీడర్,వెదజల్లే పద్ధతి ఉపయోగించడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించవచ్చు అన్నారు.వీటితోపాటు వరి పంటను కలుపు మందును డ్రోన్ ద్వారా పిచికారి చేసే విధానంపై శిక్షణ అందించారు.ప్రతి సీజన్లో వరి పంటలో రైతులకు ఎదురయ్యే చీడపీడల సమస్యలపై,నీటి యాజమాన్య పద్ధతులపై,కలుపు యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు.రైతాంగం వరి పంటలో శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందే అవకాశం ఉంటుందన్నారు.పంటలు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం శాస్త్రవేత్తల ద్వారా సలహాలు పొందాలని వాటిని పాటించడం ద్వారా వరి పంటలో మంచి ఫలితాలను పొందవచ్చు అన్నారు.అనంతరం కె.వి.కె గడ్డిపల్లి శాస్త్రవేత్త డి నరేష్ రైతులకు విత్తనాల ఎంపికను చేసుకుని విషయంపై అవగాహన కల్పించారు.దీంతోపాటు అధిక దిగుబడి నిచ్చే వరి వంగడాలపై ఆయన రైతులకు వివరించారు. భారతీయ వరి పరిశోధన స్థానం,మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ బజేంద్ర రాపిడి మినీ సాయిల్ టెస్టింగ్ కిట్టు ద్వారా భూసార పరీక్షలు ఏ విధంగా చేయాలో రైతులకు ప్రత్యక్షంగా చూపించారు.కార్యక్రమంలో కె వి కె శాస్త్రవేత్తలు ఏ. కిరణ్,సిహెచ్ నరేష్,ఆదర్శ,సుగంధి,భారతీయ వరి పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ సాయిప్రసాద్,డాక్టర్ కె సురేఖ,డాక్టర్ కవి రాజు,రైతులు అరవింద్,అంజయ్య,సైదులు,నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భాగంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

- **యువత మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పనిచేయాలి**
- **జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ, జూన్ 25( మనం న్యూస్):** అంతర్జాతీయ యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలలో భాగంగా నల్గొండ పట్టణంలోని చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో మాదక ద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడితే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సంతోషం కొరకు సేవించడం అలవాటుగా పడి డ్రగ్స్ బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే తెలియజేయాలని సూచించారు. నిషేధిత డ్రగ్స్ వాడకం వలన అనేక నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత యాంటీ డ్రగ్ సోల్జర్గా పని చేయాలని పిలుపునిచ్చారు. నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక, మానసిక ఆరోగ్య విచ్ఛిన్నం కావడంతో పాటు, ఆర్థిక సమస్యలతో పాటు సమాజంలో గౌరవం లేకుండా పోతుందని అన్నారు. యువత ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు మరియు ఏ ఇతర దేశాలకు కూడా వెళ్ళే అవకాశం దొరకక జీవితం అంధకారంలోకి వెళ్తుందని తెలియజేశారు. ఎవరైనా గంజాయి డ్రగ్స్ సేవిస్తే ఎన్డీపీఎస్ చట్టం-1985 తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నెంబర్ 8712670266 కు సమాచారం తెలపాలని కోరారు.అనంతరం నేను మాదక ద్రవ్యాల నిరోధకపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, 2 టౌన్ ఎస్సై సైదులు, వివిధ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**పెన్ పహాడ్, జూన్ 25 (మనం న్యూస్):**విద్యార్థులు డ్రగ్స్,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై కస్తాల గోపికృష్ణ అన్నారు బుధవారం దోసపహాడ్ లో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యల వల్ల ఏర్పడే అనర్థాలు దుష్ప్రభావాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నంతంగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు చాలా ప్రమాదకరమైన వీటివల్ల అనారోగ్యం ఏర్పడి భవిష్యత్తు అంధకారం అవుతుందని తెలిపారు ఎవరైనా డ్రగ్స్ అలవాటు ఉన్న వారి గురించి లేదా మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నట్లుగా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్‌ను అభినందించిన మందకృష్ణ మాదిగ



**చిలుకూరు,జూన్ 26(మనంన్యూస్):** దివ్యాంగుల సమస్యల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నమండలంలోని రామాపురం( కట్టకొమ్ము గూడెం) గ్రామానికి చెందిన భారత వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ను పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తనకు సన్మానం చేసినట్లు బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఉద్యమ గురువులైన మందకృష్ణ మాదిగ ఆదర్శంతో తెలంగాణలో దివ్యాంగుల హక్కుల సాధనకై తన పోరాటాన్ని సాగిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన వారోత్సవాలు

- **దేవరకొండ మోడల్ స్కూల్లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన వారోత్సవాలు**

**దేవరకొండ, జూన్ 25(మనంన్యూస్):** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన వారోత్సవాలను పురస్కరించుకొని దేవరకొండ మోడల్ స్కూల్లో బుధవారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం, వాటి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎఎస్పీ) మౌనిక ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎఎస్పీ మౌనిక మాట్లాడుతూ, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి బారిన పడితే భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరించారు. విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండి, చదువుపై దృష్టి సారించాలని సూచించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించి, వాటి పట్ల సమాజంలో అవగాహన పెంపొందించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు ఉపయోగిస్తున్నట్లు తెలిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. దేవరకొండ సీఐ నరసింహులు మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాజంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రజలందరి సహకారం అవసరమని అన్నారు. పాఠశాల విద్యార్థులు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్లకార్డులు ప్రదర్శించి, నినాదాలు చేశారు. ఈ అవగాహన సదస్సు ద్వారా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై పూర్తి అవగాహన కల్పించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.





# అర్ధరాత్రి ఇళ్లలో చోరీ

**మునుగోడు, జూన్ 25(మనం న్యూస్):** మండల పరిధిలోని రావి గూడెం గ్రామనికి చెందిన గుర్రం సత్తయ్య అనే వ్యక్తి ఇంట్లో గుర్తుతెలియని దొంగలు మంగళవారం అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి తాళం పగలగొట్టి బంగారం, డబ్బులు, వెండి గిన్నెలు, విలువైన వస్తువులు, ఎత్తుకొని వెళ్ళిపోయారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు, పోలీసులు అట్టి ఇంటి స్థలానికి చేరుకుని క్లూస్ టీంతో పరిశీలించారు.

# పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు అరెస్టు

**మునుగోడు జూన్ 25(మనం న్యూస్):** మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామ శివారులో నలుగురు వ్యక్తులు పేకటాడుతుండగా సమాచారం మేరకు ఎస్సై ఇరుగు రవి, స్థానిక సిబ్బంది, వెళ్లి నలుగురు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేశారు, వారి నుండి నాలుగు సెల్ ఫోన్లు, రెండు బైకులు, నగదు రూ 1460 రూపాయలు స్వాధీన పరచుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపారు.

# సాయిరాం మెడికల్ ఏజెన్సీ లో అగ్ని ప్రమాదం

**నల్లగొండ, జూన్ 25 (మనం న్యూస్ ):** నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్ లో ఉన్న సాయిరాం మెడికల్ ఏజెన్సీ లో బుధవారం అగ్ని ప్రమాదం జరిగింది. రెండో అంతస్తులోని గోదాంలో భారీగా ఎగిసి పడిన మంటలు పక్కనే యూనియన్ బ్యాంక్, సంఘమిత్ర బ్యాంక్, నోబుల్ హాస్పిటల్ భవనాలు, నివాస గృహాలు. చుట్టుపక్కల ప్రజలు, దుకాణదారులు, నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో భయాందోళనకు గురయ్యారు. స్థానికుల వివరాల మేరకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తోనే అగ్ని ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రాథమిక అంచన రెండు ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది, అదుపులోకి మంటలు, మెడికల్ షాప్ గోదాంలో లక్షల్లో విలువైన మెడిసిన్స్ ఉన్నట్లు అంచన ప్రమాదం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.








# పితృదేవతలను స్మరిస్తూ అమావాస్య అన్న ప్రసాదం పంపిణీ



**నేరేడుచర్ల, జూన్ 25 మనం న్యూస్ :** స్వర్గస్తులైన అయినవాళ్లను పెద్దవాళ్లను తలచుకుంటూ అమావాస్య అన్న ప్రసాదం పంపిణీ నిర్వహిస్తూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ సభ్యులు లు. నేరేడుచర్ల పట్టణ కేంద్రానికి వివిధ పనులపై వచ్చే ప్రజలకు గురువారం అమావాస్య సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సుమారు 500 మంది బాటసారిలకు అన్నదాన వితరణ జరిగినది. ఇంతమందికి ఈ సందర్భంగా అన్నం వడ్డించడం సంతోషాన్ని అందించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమము ఆర్యవైశ్యుల దాతలు సహకారముతో జరిగినది. ఈ కార్యక్రమంలో కందిబండ శ్రీనివాస్ కొత్త లక్ష్మణ్ ఊటుకూరు నటరాజ్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు పి వి టి గజవెల్లి నరసింహారావు ఓరుగంటి గణేష్ కట్టమూరు మధు రాచకొండ అంజయ్య కందిబండ నాగేశ్వరరావు రాచకొండ రవి పైడిమర్రి వాసు ఉప్పల పుల్లయ్య రాచకొండ విజయ్ రాచకొండ శ్రీనివాస్ కంది బండ సైదయ్య కందిబండ రవి చెరుకు రాము నోముల రామారావు వజ్రపు చిన్న వెంకటేశ్వరలు మా శక్తి మోహన్, చిట్టిప్రోలు కామేశ్వరరావు బొడ్డు నాగేశ్వరరావు జ్యూస్ పాయింట్ అనిల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాన్ని ఆకస్మాకంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**త్రిపురారం, జూన్ 25(మనం న్యూస్):** వసతిగృహాలలో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల చదువుతోపాటు, వారి భద్రతను చూడాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, త్రిపురారం లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహం అంతా కలియతిరిగిన తర్వాత వసతి గృహంలోని కొన్ని గదులు పెచ్చులూడిపోయి పడిపోయేందుకు సిద్ధంగా ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే ఆ భవనాన్ని ఖాళీ చేసి సురక్షిత భవనంలోకి మారాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వసతి గృహంలో సౌకర్యాలను, విద్యార్థుల భోజనం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, త్రిపురారం తాసిల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీవో విజయ్ కుమారి, ఆర్ ఐ గుండెబోయిన సైదులు, గ్రామపంచాయతీ కార్యదర్శి కోడి రెక్కల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# నషా ముక్త్ భారత్ కార్యక్రమం పై సమన్వయ సమావేశం

**భువనగిరి, జూన్ 25 (మనం న్యూస్):** మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను గుర్తించి, వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఎవరు కూడా పెడదోవ పట్టకుండా భావి పౌరుల భవిష్యత్తును కాపాడాలని హితవు పలికారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడకుండా అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేసి అవి క్రియాశీలకంగా పని చేసేలా చూడాలన్నారు. రానున్న రోజుల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని స్కూళ్ళు, కాలేజీలలో ప్రదర్శించాలని, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలను జాగృతం చేయాలన్నారు. గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. పాఠశాలలలో, కాలేజీ లలో విద్యార్థులచే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై పై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపీ లక్ష్మీనారాయణ, రెవిన్యూ డివిజనల్ అధికారికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, అటవీ శాఖ అధికారి పద్మజా, ఎక్సైజ్ సూపర్నెంట్ విష్ణు మూర్తి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింగరావు, జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి సునంద సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్ కు మొహర్రం వేడుకల ఆహ్వానం



**హుజూర్ నగర్,జూన్ 25, మనం న్యూస్ :** పట్టణంలో ఆనాటి నుండి తరతరాలుగా ఆనవాయితీగా వస్తూ హిందూ,ముస్లిం సోదరులు ఐక్యమతంగా ఉంటామని సమాజానికి చాటి చెప్పే వేడుక మొహర్రం వేడుకని హుజూర్ నగర్ పీర్ల ముజావర్లు షేక్ సైదా,నాగుల్ మీరా అన్నారు.బుధవారం మొహరం వేడుకల మొట్టమొదటి ఆహ్వాన పత్రికను రాష్ట్ర సివిల్ సప్లై,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మాతుల్లా హుస్సేన్, సీఈఓ మహమ్మద్ అసదుల్ల ఖాన్ అందజేసి వేడుకలకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మొయిన్,మీరా పాషా,గౌడ సొసైటి అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్, తదితరులు,పాల్గొన్నారు.